**పత్రిక ప్రకటన**

2022-23 సంవత్సరానికి సంబంధించి విభిన్న ప్రతిభావంతులు (వికలాంగులు) కొరకు గ్రూప్-4 సర్వీసులో కేటాయించబడి భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న టైపిస్ట్-1, లైబ్రేరియన్ గ్రేడ్ - III-2 మరియు నాల్గవ తరగతి శ్రేణి నందు కామాటి-3, పి.హెచ్ వర్కర్-2, కుక్ -1 మరియు ఫిట్టర్ కూలి-1 పోస్టులకు గాను మొత్తం 10 పోస్టుల నిల్వ ఖాళీల భర్తీ కొరకు విడివిడిగా ధరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ అవకాశాన్ని జిల్లాల విభజనకు ముందు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కు (**Erstwhile SPSR Nellore District**) చెందిన అర్హులైన విబిన్న ప్రతిభావంతులు వినియోగించుకోవచ్చును. ఈ బ్యాక్ లాగ్ ఉద్యోగాలకు సంబంధించి ధరఖాస్తు చేయు విదానము మరియు నోటిఫికేషన్ యొక్క సూచనలు **https:// spsnellore.ap.gov.in** వెబ్ సైట్ లో **notice-category/recruitment/ అను టాబ్** https://www.spsrsrdrecruitment.com నందు పొందుపరచబడియున్నది, కావున అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తేదీ: 18-04-2023 సాయంత్రం 05:00 గంటల లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకొని ఆ యొక్క ధరఖాస్తు ప్రతిని అదే తేదీ లోపల నెల్లూరు నగరం, కొండయపాలెం రోడ్ , వనంతోపు లో గల విబిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయములో సమర్పించాలని ఏదైనా సందేహ నివృత్తి కొరకు కొరకు కార్యాలయ ఫోన్ నెంబర్ 0861-2329581 ను పని వేళలలో మరియు పని దినములలో సంప్రదించగలరని జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలనుసారం శాఖ సహాయ సంచాలకులు శ్రీ మతి వి.నాగరాజ కుమారి గారు ఒక ప్రకటనలో తెలియజేసియున్నారు.

29/3/2023

**సహాయ సంచాలకులు విబిన్న ప్రతిభావంతులు**

**మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ,**

**శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా**

కలెక్టరు వారి కార్యాలయము

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

**నోటిఫికేషన్**

ఆర్సీ.సంఖ్య:ఎ/యస్.ఆర్.డి/2023 తేది:29 -03-2023

2022-23 సంవత్సరానికి సంబంధించి విభజనకు ముందు పాత శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కు చెందిన అర్హులైన విభిన్న ప్రతిభావంతులు (వికలాంగులు) కొరకు గ్రూప్-4 సర్వీసులో కేటాయించబడి భర్తీ కాకుండా ఖాళీగా ఉన్నటైపిస్ట్, లైబ్రరి అసిస్టెంట్ మరియు నాల్గవ తరగతి సర్వీసునందు, పి. హెచ్ వర్కర్, ఫిట్టర్ కూలీ, కుక్,కామాటి మొదలయిన ఉద్యోగముల నిల్వ ఖాళీల భర్తీ కొరకు విడివిడిగా ధరఖాస్తులు కోరబడుచున్నవి.

**జిల్లా లోని ఖాళీల వివరములు:-**

(గ్రూప్-4 సర్వీసు)

**GROUP-IV**

| వ.సంఖ్య | కేడర్ | ఇప్పటి వరకు అందిన బ్యాక్ లాగ్ ఖాళీల వివరములు | | | | | | | | మొత్తము ఖాళీలు | విద్యార్హతలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వి.ఐ | | హెచ్. ఐ | | ఓ. హెచ్ | | మేధో వైకల్యం/ మానసిక అనారోగ్యం/ బహుళ వైకల్యం | | | |
| | | జనరల్ | మహిళ | జనరల్ | మహిళ | జనరల్ | మహిళ | జనరల్ | మహిళ | | |
| 1. | టైపిస్ట్ | - | 1 | - | - | - | - | - | - | 1 | డిగ్రీ తో పాటుగా ఇంగ్లీషు మరియు తెలుగు నందు టైపు హయ్యరు పాసు అయివుండాలి మరియు కంప్యూటర్ ఆటోమేషన్ నందు పరిజ్ఞానము కలిగి ఉండవలెను. |
| 2. | లైబ్రరి అసిస్టెంట్– గ్రేడ్ -III | - | - | 1 | - | 1 | - | - | - | 2 | ఇంటర్మీడియట్ తో పాటు సర్టిఫికెట్ ఇన్ లైబ్రరి ఇన్ఫర్మేషన్ (సి.ఎల్.ఐ.యస్.సి) /బి.యల్.ఐ.యస్సి./ యం.యల్.ఐ.యస్సి కోర్సు నందు ఉత్తీర్ణులై ఉండవలెను. |
| **మొత్తము ఖాళీలు** | | | | | | | | | | 3 | |

(నాల్గవ తరగతి సర్వీసు )

**CLASS-IV**

| వ.సంఖ్య | కేడర్ | ఇప్పటి వరకు అందిన బ్యాక్ లాగ్ ఖాళీల వివరములు | | | | | | మేధో వైకల్యం/ మానసిక అనారోగ్యం/ బహుళ వైకల్యం | | మొత్తము ఖాళీలు | విద్యార్హతలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వి.ఐ | | హెచ్. ఐ | | ఓ. హెచ్ | | | | | |
| | | జనరల్ | మహిళ | జనరల్ | మహిళ | జనరల్ | మహిళ | జనరల్ | మహిళ | | |
| 1. | కుక్ | - | - | - | - | 1 | - | - | - | 1 | 5వ తరగతిఉత్తీర్ణులు అయివుండాలి |
| 2. | కామాటి | 1 | - | - | 1 | 1 | - | - | - | 3 | 5వ తరగతిఉత్తీర్ణులు అయివుండాలి |
| 3. | పి.హెచ్ . వర్కర్ | 1 | - | - | - | 1 | - | - | - | 2 | 5వ తరగతి ఉత్తీర్ణులు అయివుండాలి |
| 4. | ఫిట్టర్ కూలి | - | 1 | - | - | - | - | - | - | 1 | 5వ తరగతిఉత్తీర్ణులు అయివుండాలి |
| | మొత్తం | 2 | 1 | 0 | 1 | 3 | - | - | - | 7 | |

అభ్యర్ధులు గమనించ వలసిన ముఖ్యమైన సూచనలు:-

| | |
|---|---|
| 1. | ధరఖాస్తు చేసే అభ్యర్ధి కనీస వయస్సు తేది:-01.07.2022నాటికి18+ సంవత్సరములు నిండి ఉండవలెను, అలాగే గరిష్ట వయసు52 (42+10) సంవత్సరములు దాటి ఉండరాదు. |
| 2. | G.O.Ms.No. 31 Women Development Child & Disabled Welfare Department, తేది. 01-12-2009, సదరం వైద్య ధృవీకరణ పత్రం ప్రకారం శారీరక చలన/దృష్టి లోపం గల దివ్యాంగులైతే కనీస వైకల్యం 40 శాతం మరియు ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యం గల దివ్యాంగులైతే కనీసం 40శాతంమరియుబధిర (మూగ, చెవుడు) దివ్యాంగులు ఐతే కనీస వైకల్యం 75 శాతము కలిగి వుండాలి. |
| 3. | జిల్లా వెబ్ సైట్https://spsnellore.ap.gov.in/notice_category/recruitment/నందు గల సంబంధిత ధరఖాస్తు లోని అన్ని కాలమ్స్ ఆన్ లైన్ లో పూరించి సంబంధిత ధృవీకరణ పత్రాలు జత పరచి ఆ యొక్క దరఖాస్తు ప్రతిని,సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధులుసంక్షేమ శాఖ కార్యాలయానికి అభ్యర్ధి నిర్ణీత సమయములో ధరఖాస్తుతో పాటు 1.సదరం వైద్య ధృవీకరణ పత్రము 2.విద్యార్హత ధృవీకరణ పత్రములు 3.ఎంప్లాయ్ మెంటు కార్డు 4.4వ తరగతి నుండి 10 వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్ 5. స్థిర నివాస ధ్రువీకరణ పత్రములు 6.పాస్ పోర్ట్ సైజు ఫోటో మరియు 2 ఖాళీ ఎన్వలప్ కవర్లువిడిగా మొదలగు వాటి ప్రతులను గెజిటెడ్అధికారిచే అటెస్ట్ చేయించిపూర్తి చేసిన దరఖాస్తును, తేది:18.04.2023, సాయంత్రం 05.00 గంటల లోగా స్వయంగా, ప్రతినిధి, మరియు పోస్టల్ ద్వారా కాని వచ్చి దరఖాస్తును సమర్పించగలరు. పోస్టల్ వారి జాప్యముకు ఈ కార్యాలయము బాధ్యత వహించదు. |
| 4. | ప్రభుత్వ ఉత్తర్యులు జి.ఓ.యం.యస్.నం.31,స్త్రీ, శిసు మరియు వికలాంగులు సంక్షేమ శాఖ, తేది:01-12-2009, జి.ఓ.యం.యస్.నం.23,స్త్రీ,శిసుమరియు వికలాంగులు సంక్షేమ శాఖ, తేది:26-05-2011జి.ఓ.యం.యస్.నెం.99,జి.ఎ.డి(సర్వీసులు) శాఖ, తేది:04-03-2013 మరియు జి.ఓ.యం.యస్.నెం.2,స్త్రీ, శిసు మరియు వికలాంగులు సంక్షేమ శాఖ, తేది:19-02-2020 ప్రకారం, అంధులు, బధిరులు మరియు శారీరక అంగవైకల్యము గల వారికి రిజర్వు చేయబడిన టైపిస్ట్ పోస్టులు మరియు ఇతర పోస్టులు ప్రకటించబడి, గత నియామక ప్రక్రియలో అర్హులైన అభ్యర్ధులు లేని సందర్భములో ప్రస్తుత నోటిఫికేషన్లో అదే విభాగం వారికి పోస్టులు ప్రకటించబడును, ఈ నియామక ప్రక్రియలో అర్హులైన అభ్యర్ధులు లేనిచో సదరు ఖాళీలను తదుపరి విభాగముల వారికి పూర్తిగా కాని పాక్షికముగా కానిబదిలీ చేయబడును. |
| 5. | జి.ఓ.యం.యస్.నం.2,స్త్రీ,శిశు మరియు వికలాంగులు సంక్షేమ శాఖ, తేది:19-02-2020 ప్రకారం, మహిళలకు ప్రకటించబడిన పోస్టులు అర్హులైన మహిళా అభ్యర్ధులు లేనిచో అదే విభాగంలో గల పురుష అభ్యర్ధులకు ప్రాధాన్యత కల్పించబడును. |
| 6. | ఒక అభ్యర్ధి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచినచో ప్రతి పోస్టునకు విడి విడిగా ధరఖాస్తు చేయవలెను. |
| 7. | ఏ పోస్ట్ నకు ఎంపికైన అభ్యర్ధిఅట్టి ఉద్యోగమునకు సంబంధించిన విధులు తానే ఖచ్చితముగా నిర్వర్తించవలసి ఉంటుంది. విధి నిర్వహణలో వైకల్యం కారణము చూపి విధులు నిర్వహించలేను అనరాదు. ఎంపిక ప్రక్రియ రోజే అభ్యర్ధి అట్టి ధృవీకరణ పత్రము కమిటీ వారికి అందచేయాలి. |
| 8. | ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్ధి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టులోని తర్వాత అభ్యర్ధిని పరిగణలోకి తీసుకోబడుతుంది. |
| 9. | అర్హత లేని మరియు అసంపూర్తి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు చేయబడవు. |
| 10. | గ్రూప్-IV ఉద్యోగాల నియామక ప్రక్రియ విధానం:- డిగ్రీ లోని మార్కులను అనుసరించి మెరిట్ లిస్టుస్థానాలలో ఉన్న అభ్యర్ధులకు యస్.ఐ.సి. నెల్లూరు వారి ద్వారా కంప్యూటర్ ఆటోమేషన్ టెస్ట్ నిర్వహించబడును,అట్టి అభ్యర్ధి సదరు టెస్టు నందు ఉత్తీర్ణులు కాని యెడల మెరిట్ లిస్టులోని తదుపరి అభ్యర్ధికి అవకాశం ఇవ్వబడుతుంది. ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ప్రకారం జూనియర్ అసిస్టెంటు / టైపిస్ట నియామకాలు జరుగుతాయి. |
| 11. | టెక్నికల్ పోస్టులు ఉద్యోగాల నియామక ప్రక్రియ విధానం:-టెక్నికల్ కోర్సులో సంపూర్ణ కాల వ్యవధి పూర్తీ చేసి అందు ఉత్తీర్ణులై ఉండవలెను. సదరు పోస్టునకు అకాడమిక్ విద్యార్హత మార్కుల ఆధారంగా మెరిట్ నిర్ణయించబడును మరియు సంపూర్ణ టెక్నికల్ విద్యార్హతను పరిగణలోకి తీసికొని మాత్రమే నియామకాలు జరుగుతాయి. |
| 12. | క్లాస్-IV ఉద్యోగాల నియామక ప్రక్రియ విధానం:- జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలు మేరకు ఎంపిక ప్రక్రియ నిర్ణయించబడును మరియు అభ్యర్ధులవయస్సు: 20 మార్కులు, వైకల్య శాతం: 20 మార్కులు, ఎంప్లాయిమెంట్ సీనియారిటీ: 10 మార్కులు చొప్పున వెయిటేజ్ ఇవ్వబడును. |
| 13. | కనీస విద్యార్హత/సాంకేతిక విద్యార్హతలకు సంబంధించిన మార్కుల ధృవీకరణ పత్రములు తప్పనిసరిగా జత పరచవలెను. |
| 14. | ధృవీకరణ పత్రములు ఆన్ లైన్ లో జతచేయని అభ్యర్ధుల యొక్క దరఖాస్తులను తిరస్కరించబడును మరియు జత చేసిన పత్రముల నకలు స్పష్టముగా కనబడు విధముగా జత పరచవలెను. |

| | |
|---|---|
| 15. | నోటిఫికేషన్ లో విడుదల చేయబడిన టైపిస్టు పోస్టులు, సాంకేతిక పోస్టులకు పూర్తి అర్హత కలిగి మరియు సంబంధిత కోర్సులు గుర్తింపు పొందిన బోర్డు నుండి ఉత్తీర్ణతా సర్టిఫికేట్ ను కలిగి ఉండవలెను. ఏ కారణం చేతనైనా సంబంధిత కోర్సునండు అసంపూర్ణ మరియు పూర్తి చేయనటువంటి వారి దరఖాస్తును పరిగణన లోనికి తీసుకొనబడదు. మరియు కండీషనల్ నియామకాలు చేయబడవు. |
| 16. | మెరిట్ కనబరచిన అభ్యర్థులకు వైకల్య మరియు విద్యార్హతల నిజ నిర్ధారణ ధృవీకరణ కొరకు అభ్యర్థులను సంబంధిత అప్పీలేట్ మెడికల్ బోర్డులకు మరియు సబంధిత విద్యా సంస్థలకు వారి ధ్రువపత్రములు పంపబడును. |
| 17. | ఈ ప్రకటనలోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు మరియు మార్పులు చేర్పులు లేదా ప్రకటనను పూర్తిగా రద్దు చేయు అధికారము జిల్లా కలెక్టర్ వారికి మాత్రమే కలదు. |
| 18. | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోనటకు అర్హులు.ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 104 తేది:24.3.2000, సాధారణ పరిపాలన యస్.పి.యఫ్.ఎ, ప్రకారం అంధులు మరియు బధిరుల స్థానిక నివాసము నిర్ణయించబడును. |
| 19. | అభ్యర్థులు సమర్పించిన సర్టిఫికేట్ లు ఏ కారణం చేతనైనానకిలీ సర్టిఫికేట్ అని గుర్తించినచొ వారి పై చట్టరీత్యా క్రిమినల్ చర్యలు తీసుకొనబడును. |
| 20. | పూర్తి సమాచారము కొరకు కార్యాలయపుపని వేళలో 10.A.M నుండి 5.P.M., పని దినములలో ఫోన్ నెంబర్ 0861-2329581నకు ఫోన్ ద్వారా సంప్రదించగలరు. |
| 21. | పూర్తి ప్రకటన, నిబంధనలు క్షుణ్ణంగా చదివి, దరఖాస్తు ఫారమునకు సంబంధిత ధృవీకరణ పత్రాలను జత చేసి ప్రకటన వెలువడిన తేది నుండి నిర్ణీత గడువు లోపు, వనంతోపు, కొండాయపాలెం రోడ్ లో గల, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధులుసంక్షేమ శాఖ కార్యాలయము నందు సమర్పించవలెను.<br>దరఖాస్తు చేసుకొనుటకు మరియు , ప్రకటన గూర్చి పూర్తి వివరములు జత చేయు పత్రములు కొరకు<br>వెబ్ సైట్ https://spsnellore.ap.gov.in/notice_category/recruitment/ను సందర్శించగలరు. |

సం/- కె.వి.యస్. చక్రధర్ బాబు
కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

//ఆదేశానుసారం//

29/3/2023

సహాయ సంచాలకులు
విబిన్న ప్రతిభావంతులు మరియు
వయో వృద్దుల సంక్షేమ శాఖ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా